విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 31 ఆగస్టు 2024 | 8 పేజీలు

విశాలాంధ్ర - తిరుపతిసిటీ:

ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని వేంకటేశ్వర దివ్యారామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం 2024 కార్యక్రమంలో కలెక్టర్, జేసీ శుభం బన్సల్, సంబంధిత అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ

- ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలి: కలెక్టర్
- ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి: జేసీ
- మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యం: జూ పార్క్ క్యురేటర్ సెల్వం
- నవంబర్ వరకు విరివిగా జిల్లాలో మొక్కలునాటాలి: జిల్లా అటవీశాఖ అధికారి సతీష్

2లో

నేడు పెన్షన్‌లు పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే సెప్టెంబర్ నెల పింఛన్లను శనివారం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నెల 31జిల్లాలో 2,70,543 మంది లబ్దిదారులకు సుమారు రూ.114.12 కోట్లు పంపిణీ చేయనున్నట్లు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ల పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఉదయం 6గం. ల నుండి పింఛన్ పంపిణీ ప్రారంభించాలని అధికారులకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 31న వందశాతం పెన్షన్ల పంపిణీ పూర్తిచేయాలని, ఏదేని కారణంగా మిగిలి పోయిన వారికి సెప్టెంబర్ 2వ తేదీన మాత్రమే పంపిణి చేయాలని,. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషన ర్లు సక్రమంగా పంపిణీ చేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి : ఎంపి

విశాలాంధ - చిత్తూరు: భూమిపై ప్రతి జీవి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా వృక్ష సంపదపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, అడవులను సంరక్షిం చుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు.

- వివరాలు 2లో

తిరుమలలో...

పచ్చదనాన్ని పెంపొందించాలి

- టీటీడీ ఈవోజె.శ్యామల రావు

2

2న కలెక్టరేట్ ఎదుట జరిగే...

ధర్నాను జయప్రదం చేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగర కేంద్రమైన శుక్రవారం సాయంత్రం 4 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగర శాఖ కార్యదర్శిల సమావేశం మంజులమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ జాతీయ సమితి పిలుపులో భాగంగా అధిక ధరలకు వ్యతిరే కంగా సిపిఐ జిల్లా వ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం సెప్టెంబర్ 1 నుండి 5తేదీ వరకు నియోజకవర్గల్లో

2

పొద్దుపొడిచే లోగానే పింఛన్ల పంపిణీ

జిల్లాలో 2,67,089 మంది లబ్ధిదారులు - సుమారు రూ.113.01 కోట్లు పంపిణీకి చర్యలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ శనివారం ఉదయం 6 గంటలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. పింఛన్ల పంపిణీ ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 2,67,089 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. వీరికి సచివాల సిబ్బంది ద్వారా 113.01 కోట్లు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలు, డప్పు కళాకారులకు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు పెంచడమైనదని, అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000 నుంచి రూ.6,000 వరకు పెంచారు., డి ఎం హెచ్ ఓ పెన్షన్ లు రూ.5,000 నుంచి రూ.10,000 వరకు, శాశ్వత వికలాంగులకు రూ.5,000 నుంచి రూ.15,000 వరకు పెంచారు. సచివాలయ సిబ్బంది ఈ నెల 31నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశించారు.

2లో

మొక్కలతోనే మానవాళి మనుగడ

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరాలు పెరిగే కొద్దీ, భవన ఆవాసాలు పెరిగి అడవుల విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. అడవి విస్తీర్ణం పెంచడానికి మొక్కలు విరివిగా నాటి చెట్ల శాతం పెంచాలని, మొక్కలను నాటడం మాత్రమే కాదు దాని పెంపకం కూడా ప్రతి ఒకరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. పిల్లలు వారి పాఠశాలల్లో మొక్కలు నాటి వాటిని నీరు పోసి వాటి పెరుగుదల జరిగేలా చూడాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ వాహనాలు తదితర కారణాల వలన కాలుష్యం పెరుగుతోందని, మొక్కలు పెంచడం ద్వారా వాతావరణంలో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు.చెట్లు, అటవీ సంపద తగ్గిపోవడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ కారణంగా పర్యావరణం పూర్తి దెబ్బతిని ఉష్ణోగ్రతలు పెరగడం ద్వారా ప్రకృతి విపత్తులు ఏర్పడి మనిషి మనుగడకు విఘాతం ఏర్పడుతోందని అన్నారు. ప్రధాన మంత్రి 'ఏక్ పేడ్.. మా కే నామ్' పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. జిల్లాలో యాభై లక్షల మొక్కలు నాటే లక్ష్యం మేరకు ప్రణాళికా బద్ధంగా అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హరితాంధ్ర ప్రదేశ్‌కు కంకణ బద్ధులై రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హరితాంధ్ర కోసం అడుగేద్దాం ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం అనే నినాదంతో ప్రతి ఒకరు హరిత యజ్ఞంలో పాలు పంచుకోవాలని, మన జిల్లాను, ప్రతి ఊరును పచ్చదనంతో కళకళ లాడేలా విరివిగా మొక్కలు నాటేలా కంకణ బద్ధులవుదాం అని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జేసీ శుభం బన్సల్ మాట్లాడుతూ ఈ వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని వర్గాల వారికి విస్తృతంగా అవగాహన కల్పించి ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. జూ పార్క్ క్యురేటర్ సెల్వం మాట్లాడుతూ 1950 లో మొట్ట మొదటి సారిగా వన మహోత్సవం చేపట్టడం జరిగిందని తెలిపారు. వన మహోత్సవం అనేది ఒక పండుగ అని మన భవిష్యత్తు కోసం చేపడుతున్న పండుగ అని తెలిపారు. క్వీన్ ఆఫ్ ట్రీస్ డాక్యుమెంటరీ చూస్తే అందులో మొక్కలు నాటడం ద్వారా బయో డైవర్సిటీ కి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. స్టేట్ సిల్వి కల్చరిస్ట్ యశోదా బాయ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలో 50 శాతం అటవీ సంపద వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని లక్ష్యం నిర్దేశించుకుని కార్యాచరణ అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. స్థానికంగా ఉండే మర్రి, రావి, ఎర్ర చందనం వంటివి తిరుపతి జిల్లాలో విరివిగా ఉన్నాయని, ఏవైతే మొక్కలు ఆరోగ్యానికి బాగా సహకరించే వంటి వాటిని విరివిగా పెంచాలని కోరారు.జిల్లా అటవీ శాఖ అధికారి తిరుపతి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతి పిలుస్తోంది అనే కార్యక్రమం పేరుతో నేటి నుంచి నవంబర్ మాసం వరకు ప్రతి విద్యా సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. సమావేశానికి ముందుగా నగరవనంలో కలెక్టర్ సంపంగి మొక్క జేసీ నాగలింగం మొక్కలు నాటి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఉసిరి, మర్రి మొక్కలు అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి నాటించారు. సమావే శంలో ముందుగా అందరితో మొక్కలు నాటడంపై ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ చివరిగా నగర వనంలో ఓపెన్ జిమ్‌ను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డివి జనల్ అటవీ అధికారి సామాజిక అటవీ విభాగం తిరుపతి ధర్మరాజు, శివ కుమార్, డీఎంహెచ్ఓ శ్రీహరి, అటవీ శాఖ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) ప్రచార ఆందోళ నిర్వహించా లని అందులో సందర్భంగా తిరుపతి మాత్రం ఈనెల 2 తేదిన జిల్లా కలెక్టరేట్ వద్ద అధికధరల పై నియంత్రణ కొరకు ప్రభుత్వాన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ గారి ద్వారా రాష్ట్రముఖ్య మంత్రి వర్యుల కు మెమోరా ండం ఇవ్వాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడు తూ సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలనిపార్టీ అల్టిమేట్ ఇచ్చిందని. కార్యదర్శి రిపోర్ట్ లో వివరించారు. తిరుపతి పట్టణంలో ఉన్నటువంటి సమస్యల పైన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అనేక సంవత్సరాలుగా తిరుపతి పట్టణంలో ఉన్నటువంటి పేదలు నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని అలాగే జగనన్న వచ్చినటువంటి పట్టాలకు ఇంటి స్థలాలు చూపించి నిర్మాణానికి సరిపోయేటువంటి ప్రభుత్వం ద్వారా ఇల్లు కట్టే వాళ్ళని డిమాండ్ చేశారు అందుకోసం సెప్టెంబర్ 2 న జరిగేటువంటి ధర్నాకు ప్రజలు స్వచ్ఛందంగా సమస్యలపైన తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనా ధ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే.రాధాకృష్ణ, కే.వై రాజా ,ఎన్.డి.రవి , శివ, సిహెచ్ శివ, పద్మ నాభంరెడ్డి, విజయమ్మ, శీను, గోవిందస్వామి, ప్రమీల, హరిత ,కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావ రణా న్ని కల్పించేందుకు పచ్చద నాన్ని పెంపొందించాలని టీటీడీ ఈవో జె.శ్యామల రావు పిలుపుని చ్చారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వన మహో త్సవంలో ఈవో, అదనపు ఈవోసిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవా రం నాడు తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంగ ణంలో మాను సంపంగి "స్థల వృక్షం" నాటారు. ఈ సంద ర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అటవీ విభాగం పరిధిలో రెండు వేలు, రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 12 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. తిరుమలలో సీడ్ బాల్ కాన్సెప్ట్ ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయో గించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహిం చనున్నట్లు చెప్పారు. టీటీడీ ఆయుర్వేద కళాశాల మరియు ఆసుపత్రి ఉన్నందున, ఈ సంస్థలకు అవసరమైన ఔషధ మొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీ పంలో అభివృద్ధి చేస్తాం "అని కూడా ఆయన తెలిపారు. కాగా టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని వివిధ ప్రదేశాలలో మాను సంపంగి (మాగ్నోలియా చంపాకా), చందనం (సంతాలమ్ ఆల్బమ్) మరియు సీతా అశోక (సరకా అసోకా) మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు భాస్కర్, ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

మొక్కలను నాటాలి

(మొదటి పేజీ తరువాయి) వనమ హోత్సవం సందర్భంగా శు క్రవారం అటవీ శాఖ ఆధ్వర్య ంలో చిత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపి ముఖ్య అతిథిగా విచ్చేసి నగర మేయర్ అముదతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడు తూ విద్యా ర్థులు అటవీ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, పెరుగుతు న్న జనాభాకు అనుగుణంగా వృక్ష సంపద కూడా పెరగాలని తెలిపారు. వృక్ష సంపదను పెంపొందించుకోవడం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవచ్చునని, చిన్న క్రిమి నుండి మానవ జాతి వరకు అందరూ వృక్ష సంపద పై ఆధారపడి ఉన్నారన్నారు. జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలని సూచించారు. వృక్షాలు గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకుని మానవాళికి అవసరమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తుందని, వర్షాలకు మూలాధారమని, భూ తాపాన్ని తగ్గించడంలో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ప్రకృతిని మనం కాపాడుకున్నప్పుడే మనిషి జీవన ప్రమాణాలు బాగుంటాయన్నారు. అడవులను నరికి వేయడం ద్వారా ప్రమాదాలన మనమే కొని తెచ్చుకుంటున్నా మన్నారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించి మొక్కలను నాటడం జరుగుతున్న దన్నారు. అడవులు రోజురోజుకు కుచించుక పోతున్నాయని, పచ్చదనం కను మరుగవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో నాటి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. నగర మేయర్ మాట్లాడుతూరాష్ట్రం పచ్చగా ఉండాలని, ప్రకృతిని పరిరక్షించుకోవాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని, చెట్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ వారు ఏర్పాటు చేసిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సోమ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పొద్దుపొడిచే లోగానే పింఛన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి) ఏదేని కారణాలతో మిగిలిపోయిన వారికి సెప్టెంబర్ 2న మాత్రమే పెన్షన్ల పంపిణీ చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో పింఛన్లను ఒక రోజు ముందుగానే సచివాలయం సిబ్బంది ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందిస్తున్నట్లు చెప్పారు. పెన్షన్ లబ్ధిదారులు అందరూ ఆగష్టు 31వ తేదీనే పెన్షన్ తీసుకోవాలని, బయట గ్రామాలకు వెళ్లినవారు కూడా ఆగష్టు 30నే చేరుకుని గ్రామాల్లో ఉండి శనివారం పెన్షన్ తీసుకోవాలని సూచించారు. సంబంధిత మండల, సచివాలయం అధికారులు వారికి సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్ లబ్ధిదా రులు ఎవ్వరు సచివాలయ కార్యాలయానికి రావలసిన అవసరం లేదన్నారు. ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ ప్రారంభించి అదే రోజు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు సదరు పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేసేలా పర్యవేక్షించాలని సూచించారు.

వృక్షో రక్షతి రక్షితః

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: యర్రావారిపాళ్యం మండల వనరుల కేంద్రం వద్ద నేడు ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం వనమ హోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు చేత మొక్కలు నాటించి వాటిని వారిచే పెంచే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ సి సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిలీ స్కౌట్స్, గైడ్స్ సంస్థలపై చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జిల్లాలోని పాఠశాలల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నకిలీ స్కౌట్స్, గైడ్స్ సంస్థలపై చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో నకిలీ స్కౌట్స్, గైడ్స్ సంస్థలు అనధికారికంగా కార్యకలాపాలు కొనసాగి స్తున్నట్లు సమాచారం అందిదని వెల్లడించారు. ముఖ్యంగా హిందుస్థాన్ స్కౌట్స్, గైడ్స్ ఆర్గనైజేషన్ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ, పాఠశాలలలో కార్యకలాపాలను నిర్వహించే ప్రయత్నాలు చేస్తు న్నారని అన్నారు. ప్రపంచ స్కౌట్ ఉద్యమం, వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గాల్ గైడ్స్ అండ్ గాల్ స్కౌట్స్ అనుబంధ సంస్థగా ఉన్న భారత్ స్కౌట్స్, గైడ్స్ మాత్రమే కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుమతించబడిన సంస్థ అని, మరే ఇతర సంస్థలకు అనుమతి లేదని, ప్రభుత్వ అనుమతి లేకుండా సదరు అనుమతి లేని సంస్థలు ఏదైనా కార్యక్రమాలు చేపట్టినట్లైతే వాటిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పాఠ శాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నకిలీ సంస్థల వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కలిగి, ఇటువంటి మోసాలకు గురికాకూడదని సూచించారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- తెదేపా నేతలు

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శని, ఆదివారాల లో ప్రతిష్టాత్మకంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా కంటి సమస్య తో బాధ పడుతున్న వారు వయసు పైబడిన వారు , వృద్ధులు ఈ శిబి రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి తదితరులు పిలుపునిచ్చారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ , ఆసుపత్రి వైద్యులు అనుభవలైన వైద్యుల చే కంటి పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగుతందని తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, మంజునాథ్, వెంకట రమణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ఎంప్లాయిస్ యూనియన్ గూడూరు డిపో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడె ంట్ సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు 4 నెలల నుండి ఇవ్వాల్సిన నైట్ అవుట్ - డే అవుట్ అలెవెన్స్ కలపాలని తెలిపారు., అదేవిధంగా విద్యా హర్హత లేని డ్రైవర్స్ కి రాష్ట్ర మేనేజిమెంట్ తీసుకొన్న నిర్ణయం ప్రకారం స్కిల్ టెస్ట్ పెట్టి ఏ.ఏ.ఎన్-12 ఇంక్రిమెంట్ లు కలపాలని కోరారు. అదేవిదంగా డిపో ఆవరణలో జెంట్స్ రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గూడూరు నుండి తిరుమల సర్వీస్ లును పునరుద్దరణ చేయాలి అని పేర్కొన్నారు. గూడూరు డిపో నుండి అలిపిరి, తిరుపతి, మంగళం డిపో లలకి డ్రైవర్స్ ని రిలీవింగ్ డ్యూటీ లకి పంపే విధానాన్ని ఆపి వేయాలన్నారు. ఇక్కడ నుండే తిరుమల సర్వీస్ లు నడిపే టట్లు చూడాలని పేర్కొన్నారు. .అనంతరం

గూడూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా నారాయణ,,డిపో కార్యదర్శి గా. చెంగయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ గా మీరయ్య , ట్రెజరర్ గా జిలాని భాష లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా గ్యారేజ్ కమిటీ అధ్యక్షులుగా మధుసూదన్, కార్యదర్శి గా శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఈ.వి .కుమార్ , తిరుపతి రీజనల్ అధ్యక్షులు గురు నాథం , సత్యనారాయణ , సుబ్బారావు, సిపిఐ నాయకులు ప్రభాకర్ , శశి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతప్రాముఖ్యత ఉంది అన్న విషయం విద్యార్థి దశ నుండి విద్యార్థులకు తెలియజేయాలని మన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు . తిరుపతి డివిజన్ నాయుడుపేట రేంజ్ గూడూరు సెక్షన్ అటవీశాఖ అధికా రుల ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థిని విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్ర పరిధిలో అనేక చెట్లను నరికి వేయడం జరిగిందని విమర్శించారు . మానవజాతి మనగడకు చెట్లు ఎంతో ముఖ్యమని మొక్కల పెంపకం మన అందరి సామాజిక బాధ్యత అని తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరూ సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వెంకటగిరి రేంజ్ సబ్ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ జ్ఞాన ప్రకాష్ నాయుడుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణయ్య , అడవి శాఖ అధికారులు కోటేశ్వరరావు మురళి,రవి గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు , టిడిపి నాయకులుఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

- ఏఐటియుసి నాయకులు డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, నియోజక వర్గ కార్యదర్శి నారాయణలు డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్నిటెంట్ డాక్టర్ షరీనాకి ఏఐటియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటి యుసి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శిలు ఎంబేటి చంద్రయ్య, నారాయణలు మాట్లాడు తూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదు అన్నారు. వారు పస్తులు ఉంటూ జీవనం సాగిస్తున్నారు అన్నారు. వారి పిల్లల కు పాఠశాల ఫీజులు కట్టుకోలేక బడి మానేస్తున్నారు అన్నారు. వారి పి.ఎఫ్ ఖాతాలోని డబ్బు లను చెల్లించాలన్నారు. వారికీ పని భద్రత కల్పించాలి అన్నారు.కాంట్రాక్ట్ మారినా ఇప్పుడు పనిచేస్తున్న కార్మికులను కొనసాగించాలి అన్నారు.ఇకనైనా ప్రతి నెల జీతం సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ,గూడూరు నియోజక వర్గ కార్య దర్శి శశి,గూడూరు పట్టణ కార్యదర్శి కాలేషా, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రెండు వేర్వేరు సంఘటనల్లో

ఐదుగురు స్మగ్లర్లు అరెస్ట్

- 28 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - తిరుపతి: వడమాలపేట, పూతలపట్టు పరిసరాల్లో 28 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకుని, 5గురు ఎర్రచందనం స్మగ్లర్ల ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్ లు కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ టీమ్ పుత్తూరు సెక్షన్ లోని వడ మాలపేట అటవీప్రాంతంలో జరిగిన కూంబింగ్ లో గురువారం 26 ఎర్రచందనం దుంగలు, ఒక ట్రక్, మరో కారు స్వాదీ.నం చేసుకు న్నారు. స్మగ్లర్లను చుట్టి ముట్టే ప్రయత్నంలో నలుగురు పట్టు బడగా, మిగిలిన వారు తప్పించు కున్నారు. అరెస్టైయిన వారిలో తమి ళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ముగ్గురు తిరువళ్లూరు జిల్లా కు చెందిన ఒకరు ఉన్నారు. మరో సంఘటనలో ఆర్ ఎస్ఐ విష్ణు వర్ధన్ కుమార్ చిత్తూరు-కడప హైవేలోని పూతలపట్టు సమీపంలోని రంగంపేట వద్ద రెండు ఎర్రచందనం దుంగలను కారులో తరలిస్తుం డగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అడ్డుకున్నారు. వారిని చుట్టు ముట్టగా ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. మిగిలిన వారు పారిపోయారు. కారుతో పాటు రెండు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పారిపో యిన వారి కోసం గాలిస్తున్నారు. రెండు కేసులను టాస్క్ ఫోర్స్ పోలీ సు స్టేషన్‌లో నమోదు చేయగా, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో వనమహోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జిల్లా రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో శుక్రవారం వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులు, భవనముల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆయన సతీమణి ఇంద్రరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్ రావు, జిల్లా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్ఐగా నరసింహారావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్ఐగా నరసింహారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న పరమేశ్వరనాయక్ ను ఉన్నతాధికారులు తిరుపతి ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో తడలో పని చేస్తున్న నరసింహారావును ఇక్కడ నియమించారు.

ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- గూడూరు డివిజన్ ఆక్వా రైతుల అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై రైతులందరూ సమిష్టిగా పోరాటం చేయాలని ఆక్వా రైతుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆక్వారైతు శ్రీనాథ్ రెడ్డి కోరారు . గూడూరు పట్టణంలోని టౌన్ హాల్లో గూడూరు డివిజన్ ఆక్వా రైతుల సమావేశం జరిగింది. రైతులు, తమ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతు శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రొయ్యల ధరలను ఎక్స్పోర్టర్లు సిండికేట్ గా మారి ప్రతిరోజు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఆక్వా రైతు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .నాణ్యమైన సీడ్ వ్యాపారస్తులు అమ్మేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాసిరకం సీడ్ అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం సి.పి. ఐ పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ రైతులంతా సమిష్టిగా పోరాటం చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామని సూచించారు. ఈ సమావేశంలో ఆవుల మనోహర్ రెడ్డి , రవీంద్ర రెడ్డి, సురేంద్ర రెడ్డి, సి.పి. ఐ పట్టణ కార్యదర్శి కాలేషా ,తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

విశాలాంధ్ర - వెంకటగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమం వెంకటగిరి పట్టణంలోని నగరవనంలో అటవీ శాఖ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేంజర్ బి.రాజేంద్రప్రసాద్ డిఆర్‌ఓలు, అటవీ సిబ్బంది ఎంపీపీ,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, జనసేన నాయకులు,యువత, అధికారులు, అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యాన్ని సంరక్షించుకోవడానికి

చెట్లను నాటాలి

- టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: జీవవైవిధ్యాన్ని సంరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని సత్యవేడు టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ శివరంజని అధ్యక్షతన పాఠశాల హెచ్ఎం చిన బాబు పర్యవేక్షణలో అటవీశాఖ అధికారులు వన మహో త్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యా వరణ సమతు ల్యతకు చెట్లు అవసరమ న్నారు. చెట్లను పెంచడం వల్ల అనేక ప్రయోజ నాలు ఉందన్నారు. ముఖ్యంగా వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించుకో వడంతో పాటు నేల సమగ్రతను కాపాడుకోవచ్చు అన్నారు. అలాగే చెట్లను విరివిగా పెంచడం వల్ల రాబోయే తరాలకు పచ్చని, స్థిరమైన భవిష్యత్తుకు బీజాలు వేద్దామ న్నారు. అటవీ శాఖ రేంజర్ జయప్ర సాదరావు మాట్లాడు తూ చెట్లను విచ్చలవిడిగా నరికి వేయడం వల్ల పర్యావ రణానికి పెనుముప్పు ఉంటుంద న్నారు.తద్వారా నేల కోతలకు గురి అవుతుంద న్నారు .దీంతోపాటు వాయు కాలుష్యం పెరగడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది అన్నారు.అందువల్ల ప్రతి ఇంటి ఆవరణలో, పొలాల వద్ద,పాఠశాల, రహదారులు వెంబడి చెట్లు నాటి వాటిని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంద న్నారు. తద్వారా చెట్లు పకృతిలోనే విషవాయువు కార్బన్డయాక్సు పీల్చుకొని మనిషికి ప్రాణవాయువు ఆక్సిజన్ను ఉత్పత్తి చేస్తుందని ఆయన వివరిం చారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి నాయకులు చెట్లు నాటి నీరు పోశారు.వేప, కానుగ, జామ,రోజా పంటి వివిధ రకాల మొక్కలు నాటడం జరిగి ంది. ఈ కార్యక్ర మంలో టిడిపి మాజీ మం డల అధ్యక్షుడు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్, ఎంపీటీసీ సరోజినీ రాబర్ట్,స్కూల్ కమిటీ చైర్మన్ మునస్వామి, టిడిపి నాయకులు శశి నాయుడు ,ప్రభాకర్ రెడ్డి, సురేష్, షణ్ముగం, ఆనంద్, రవి, బిజెపి నాయకుడు వెంకటేశులు,ఫారెస్ట్ రేంజర్ జయప్రద రావు,ఎంపీడీవో చంద్రశేఖర్. ఎం ఈఓ రవి, ఎంఈఓటు ఉప,ఉపాధి ఏపీవో కృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీ మాధవి, సచివా లయ ఇంజనీర్ భాను ప్రకాష్,అటవీ శాఖ అధికా రులు వేణు,దేవరాజులు, షణ్ముగం,పోలయ్య, మస్తాన్, చంగల్రాయ్ నాయుడు,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి, భాస్కరన్, స్వర్ణ, దయ, గోపి,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు నెలల్లో అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం

- రైల్వే డివిజనల్ ఇంజనీర్ వికాస్ యాదవ్
- మూడు గంటల పాటు హైడ్రామా
- అధికారుల చొరవతో సామరస్యంగా ముగిసిన సమస్య

విశాలాంధ్ర-తడ: తడ మండల పరిధిలోని పెరియవట్టు గ్రామానికి వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జిని నాలుగు నెలల్లో పూర్తి చేసి ఇస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ ఇంచార్జ్ వికాస్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారం పెరియవట్టు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం వద్ద ధర్నాకు చేరుకున్న గ్రామస్తులు గుమిగుడడం తో 3 గంటల పాటు హైడ్రామా చోటు చేసుకున్నాయి. రైల్వే స్థానిక అధికారుల చొరవతో సమస్య సామరస్యంగా ముగిసింది. రెండేళ్ల క్రితం పెరియవట్టు గ్రామానికి వెళ్లే రైల్వే బాక్స్ టైప్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని ప్రారంభించారు, బ్రిడ్జి నిర్మాణం కోసం త్రవ్వకాలు జరుపగా ఊట నీరు అధిక స్థాయిలో నిల్వ కావడం తో పనులు చేయడానికి కుదరక రైల్వే కాంట్రాక్టర్ పనులను ఆపివేశారు. దీంతో ఆ గ్రామాలకు వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. అప్పటినుండి పెరియవట్టు రైల్వే గేటుకు అటు వైపు గల పెరియవట్టు కుప్పం, బాలాజీ కుప్పం, ముస్లిం కాలనీల్లో దాదాపు 2 వేల మంది నివసించే గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఎన్నికల సమయంలో మాకు అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయక పోతే ఎన్నికలను బహిష్కరిస్తామని అధికారులకు తెలపడంతో స్థానిక అధికారులు రైల్వే అధికారులతో చర్చించి బ్రిడ్జి నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం తో ఎన్నికలను ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలను పూర్తిచేశారు. కానీ రైల్వే అధికారులు అండర్ పనులు ప్రారంభించక పోవడం తో గ్రామస్తులు అందరూ రైల్ రోకో చేయనున్నట్లు స్థానిక అధికారులకు శుక్రవారం ధర్నా, రైల్ రోకో చేయనున్నట్లు వ్రాత పూర్వకంగా బుదవారం వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో స్థానిక అధికారులు రైల్వే అధికారులకు సమాచారం అందించడం తో శుక్రవారం ఉదయం రైల్వే గేటు వద్దకు చేరుకున్న గ్రామస్తులు ధర్నాకు సమాయత్తం అవుతుండగా అప్పటికే రైల్వే అధికారులు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది, సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ ,తడ ఎస్ ఐ కొండప నాయుడు పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి అదుపు తప్పకుండా అప్రమత్తం చేశారు. ఉదయం 7 గంటల నుండే గ్రామస్తులు రైల్వే గేటు వద్దకు చేరుకుని ఆందోళన చేసేందుకు రాగా రైల్వే అధికారులు, స్థానిక అధికారులు సంఘటనా సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో చర్చించగా గ్రామస్తులు బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మిస్తామని రెండేళ్ల క్రితం పనులు ప్రారంభించి గుంటలు త్రవ్వి పనులు ఆపివేసారని, అప్పటినుండి గ్రామానికి వాహనాలు బస్సులు, లారీలు, మోటార్ సైకిళ్ళు రాక పోకలు లేక మత్యకారులు మత్స్య సంపద తీసుకెళ్లలేక పోతున్నానని, బడిపిల్లలు పాఠశాలలకు వెళ్లిరావాలన్నా , ఆహార పదార్థాలు తేవాలన్నా, అత్యవసర పరిస్థితులలో గ్రామానికి రావాలన్నా పోవాలన్నా ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు వారి సమస్యలను తెలపడం తో సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ ఇంజనీర్ వికాస్ జయదేవ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మురారి కుమార్ లు అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేవరకు గ్రామస్థుల రాక పోకలకు రైల్వే పట్టాలకు సమాంతరంగా కావలిమిట్ట వరకు రోడ్డు ఏర్పాటు చేసి ఇస్తామని నాలుగు నెలల్లో అండర్ బ్రిడ్జి పూర్తి చేసి ఇస్తామని ఇంచార్జీ తహశీల్దార్ శరత్, ఎం పీ డీ ఓ విజయకుమార్, పోలీస్ అధికారుల సమక్షం లో తెలిపారు. కానీ గ్రామస్తులు తమకు రైల్వే అధికారులు ఏర్పాటు చేసి ఇస్తామన్న రోడ్డు ఏర్పాటు చేసి ఇవ్వక పోయినా పర్లేదు కానీ 4 నెలల్లో 4 1/2 మీటర్ల బాక్స్ టైప్ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ఇవ్వాలని పట్టు బట్టారు. రైల్వే అధికారులు 2 3/4 మీటర్ల బాక్స్ టైప్ బ్రిడ్జితో పాటు కావలి మిట్ట వరకు రైల్వే పట్టాలకు సమాంతరంగా రోడ్డు కూడా ఏర్పాటు చేసి ఇస్తామని తెలుపగా గ్రామస్తులు 4 1/2 మీటర్ల బ్రిడ్జి నే ఏర్పాటు చేయాలని పట్టు బట్టారు. 4.1/2 మీటర్ల బ్రిడ్జి ఏర్పాటు చేస్తే నీళ్ళు ఊట ఎక్కువ వస్తుంది కాబట్టే బ్రిడ్జి పనులు ఆగాయని తెలపడం తో గ్రామంలో చదువుకున్న యువకులు సముద్రం లోనే బ్రిడ్జిని నిర్మిస్తున్నారని ఇంత చిన్న బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మించ లేరా అని ఎదురు ప్రశ్నించడంతో రైల్వే అధికారులు సమస్యను ఉన్నత అధికారులకు తెలియ జేసి గ్రామస్తులు అడిగినట్లు బ్రిడ్జి ఏర్పాటు చేసి ఇవ్వాలని ఆదేశించడం తో సంఘటనా స్థలానికి వచ్చిన అధికారులు 4.1/2 మీటర్ల బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ సమావేశం లో శాంతి భద్రతల కొరకు రైల్వే ఆర్‌పిఎఫ్ ఏఎస్ఈ పి.రాజయ్య, ఇన్స్పెక్టర్ భూమినాదన్, మరో 20 మంది రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు, పెరియవట్టు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

యుటిఎఫ్ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్రప్రభుత్వం సిపిఎస్, యుపిఎస్‌లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుధీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ఎంఈవో కార్యలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సుధీర్ మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్‌ను కొనసాగించాలని పేర్కొన్నారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వాసుదేవరావు మాట్లాడుతూ ఈ విధానం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు తీవ్ర నష్ట కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రవి, మురళి మోహన్, ప్రాణేష్, వరప్రసాద్, మురళి సింగ్, నాగేశ్వరరావు గురునాథం తదితరులు పాల్గొన్నారు.

అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్‌లో నాణ్యమైన కంటి వైద్యం

విశాలాంధ్ర-తిరుపతి: రెండు తెలుగు రాష్ట్రాల్లో 23 బ్రాంచీలు కలిగిన అతిపెద్ద ఐ కేర్ నెట్వర్క్ అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ తిరుపతి బ్రాంచ్ నందు అత్యాధునిక పరికరాలతో అందరికి అందుబాటులో నాణ్యమైన కంటి వైద్యం అందిస్తుందని అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ బ్రాంచ్ హెడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ తిరుపతి బ్రాంచ్ నందు ఆగస్టు 31 శనివారం నుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఎన్టీఆర్ వైద్యసేవలు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఇహెచ్ఎస్ ద్వారా ఉచిత కంటి వైద్యం అందించనున్నట్లు తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్, ఎయిర్ బైపాస్ రోడ్, అపోజిట్ రాస్ బిల్డింగ్, జయశంకర్ నగర్, తిరుపతి, సెల్ : 8988886021 నందు సంప్రదించాలని కోరారు.

డిమాండ్లు సాధన కోసం ఎన్ఎంయు కార్మిక నేతలు నిరసన

విశాలాంధ్ర-సత్యవేడు: డిమాండ్ల సాధన కోసం సత్యవేడు ఆర్టీసీ డిపో ఎన్ఎంయు కార్మిక నేతలు పలువురు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్ఎంయు రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య ఆధ్వర్యంలో పలువురు కార్మికులు స్థానిక డిపో గ్యారేజ్ ప్రవేశ ద్వారం వద్ద నిరసన వ్యక్తం గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులయ్య మాట్లాడుతూ రాత్రి వేళ డ్యూటీ అలవెన్స్ ఉద్యోగులకు అందడం లేదన్నారు. దీంతోపాటు ఇతర పెండింగ్ అలవెన్సులు జమచేసే విషయంలో ట్రెజరీ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరిపై ఆయన మండిపడ్డారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలంటూ ఎన్ఎంయు కార్మిక నేతలు ప్లకార్డులను ప్రదర్శించారు. అంతకు మునుపు డ్యూటీకి వెళ్ళు ఏపీపిటిడి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్యారేజ్ అధ్యక్షుడు నరేష్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుధాకర్, నాయకులు మణ్యం, కుప్పయ్య, నాగ రత్నం, కరీముల్లా, విజయన్, ఏకాంబరం, మహేష్, బాలాజీ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు జరిగే ప్రజా నాట్యమండలి ఉత్సవాలకు తరలిరండి

- చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం జరగనున్న తిరుపతి జిల్లా ప్రజా నాట్యమండలి కళా ఉత్సవాలకు కళాకారులు తరలి రావాలని ఆ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ప్రజా నాట్యమండలి ముఖ్యుల సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశానికి చిన్నం పెంచలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ జానపద కళాకారుల జీవితాలు రోజురోజుకీ దుర్భరమవుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ కళాకారులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ కళలైన కోలాటం, చెక్కభజన, బృందావన భజన, పండరి భజనలాంటి భక్తిరస కార్యక్రమాలు పల్లెల్లో జరుగుతుంటాయన్నారు. ఈ కళాకారుల జీవితాలు చాలా అధ్వాన పరిస్థితిలో ఉన్నాయన్నారు అందుకోసమే కళాకారులందరికీ ప్రభుత్వ నుంచి గుర్తింపు కార్డులు, పింఛన్లు, ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి అవసరమైనన్ని లోన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కళా ఉత్సవాలకు విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి. హరినాథరెడ్డి, తెలుగు సినీ డైరెక్టర్ సోము సుందరం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రామానాయుడు, బీమాస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్, మాజీ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు హాజరు అవుతారన్నారు. ఈ కళా ఉత్సవాల జయప్రదం చేయడానికి ప్రతి గ్రామం నుంచి కళాకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కరపత్రాలు విడుదల చేసిన వారిలో ఏఐటీయూసీ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నియోజకవర్గం కార్యదర్శి పి.గురవయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్, గోపి, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి ముని చందు, రుద్రపాక శ్రీనివాసులు, నరసయ్య, పవన్ తదితరులు ఉన్నారు.

చంద్రగిరి ఎస్‌బిఐ ఏటిఎంలో నగదు చోరీ

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి కొత్తపేట బస్టాండ్ సర్కిల్ దేవరాజులు కాంప్లెక్స్‌లో ఉంటున్న ఎస్బిఐ ఏటిఎంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. దుండగుడు సెక్యూరిటీ దుస్తులతో కారులో వచ్చి కారు బయట నిలిపి ఏటిఎం గదిలోకి ప్రవేశించి ఏటిఎం మిషన్ తెరిచి అందులో ఉండిన 39 లక్షల రూపాయలను ఎత్తుకొని వెళ్ళినాడు. చంద్రగిరి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ మనోజ్ తన పై అధికారుల ఆదేశాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏటిఎం గదిలో సైరన్ (అల్లారం) మోగకపోవడం, దుండగుడు చాకచక్యంగా ముఖం కనిపించకుండా మాస్కు వేసుకోవటం, ఏటిఎం వద్ద సెక్యూరిటీ గార్డు లేకపోవటంతో దుండగుడు సులభంగా ఏటిఎం గదిలోకి వెళ్లి చోరీకి పాల్పడ్డాడు. గుండగుడు తన కారును ఏటిఎం సమీపంలో నిలిపి ఉంచి మొదటగా ఏటిఎం గదిలోకి ప్రవేశించి గదిని క్షుణ్ణంగా పరిశీలించి తిరిగి కారు వద్దకు వచ్చి కారులో ఉండిన బ్యాగును ఏటిఎం గదిలోకి తీసుకెళ్లి చాకచక్యంగా ఏటిఎం మిషన్ తెరిచి నగదు దోచుకెళ్లాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించి ఈ విషయాన్ని పై అధికారులకు తెలిపారు. తిరుపతి నేర విభాగం పోలీస్ అదనపు సూపరిండెంట్ నాగభూషణం, డిఎస్పి రమణ కుమార్, చంద్రగిరి సిఐ రామయ్య లు సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీం ని రప్పించి ఏటిఎం, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. ఏటిఎం మిషన్‌లో నగదును అమర్చే సిబ్బంది తరహాలోనే సదరు దుండగుడు చాకచక్యంగా ఏటిఎం మిషన్ తెరిచి అందులో ఉండిన నగదును దోచుకెళ్లటంతో ఏటిఎం మెషిన్‌లో నగదు పెట్టే ఏజెన్సీలో పనిచేసి అనుభవం కలిగిన దుండగుడుగానే స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనుభవం కలిగిన దుండగుడు కాబట్టి అలారం మోగనీకుండ చేశాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చోరీ సంఘటన ఏటిఎం వద్ద అమర్చిన సీసీ కెమెరాలో క్షుణ్ణంగా రికార్డయి ఉన్నాయి. ఏటిఎం చోరీ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోలీసులు దుండగుడి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కోట: మండల పరిధిలోని ఉప్పారువారి పాలెం చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దీవి ఆనందమోహన్ కుమార్ ఆచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సహస్రనామార్చనలు జరిపించారు. అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజలు జరిపించారు.

వేమాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మంగళపురి గ్రామంలో వెలసిన వేమాలమ్మ అమ్మవారిని టిడిపి నాయకులు దర్శించుకున్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి మండలం, మంగళపురి గ్రామంలోని "వేమాలమ్మ అమ్మవారి" కొలుపు జరిగింది. ఈ కొలుపుకు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై అనంతరం అమ్మవారిని దర్శించుకొని అనంతరం గ్రామస్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కన్నాలి ప్రతాప్ రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, ప్రవీణ్, వెంకట, ఖాదర్, వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి తరలిరండి

భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్!

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని భీమ్ గాని పల్లి సర్కిల్లో ఉన్న ఆర్సీవై ప్రాంగణంలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు గోడే రామచంద్ర యాదవ్ శుక్రవారం రోజు సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం శ్రావణ మాసంలో భాగంగా నాలుగవ శనివారం రోజున ఇదే ప్రాంగణంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నుండి యావత్ మంది భక్తులు తరలివచ్చి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాం అన్నారు వచ్చే భక్తులందరికీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఐదు నుండి ఆరు వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులకు కన్నులు విందుగా ఉండే విధంగా ఈ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు వచ్చే భక్తులందరికీ అన్నా ప్రసాదము అంతేగాక ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు కావున భక్తాదులందరూ తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు పొంది స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో భారత చైతన్య యోజన పార్టీ నాయకులు హరినాథ్ రెడ్డి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు దొరవారిసత్రంలో గ్రామ రెవెన్యూ కోర్టు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని బూదూరు గ్రామంలోని రికార్డులు తారుమారు చేసి ఓ రియల్టర్ పొలాలను అమ్మేశాడు అనే వార్తలు 'విశాలాంధ్ర' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వార్తలకు స్పందించిన తహసీల్దారు శైలకుమారి శుక్రవారం బూదూరు గ్రామంలోని కొంత మంది రైతులకు రెవెన్యూ కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి కూడా ఉన్నతాధికారులతో చర్చించి రెవెన్యూ కోర్టులు ఏర్పాటు చేసి న్యాయం చేస్తామన్నారు. వీరితోపాటు డిప్యూటీ తహసీల్దారు గోపిరెడ్డి కూడా ఉన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించుకుందాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపొందించాలని శ్రీకాళహస్తి టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ... మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పుట్టిన రోజులు, శుభకార్యాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి జీవిత కాలంలో వీలుపడినన్ని మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాలని కోరారు. ఈ ప్రకృతి వైపరీత్యాలు కాలానుగుణంగా వర్షాలు కురవకపోవడం పర్యావరణంలో మార్పులు రావడం గమనిస్తున్నామని తెలియజేశారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అటవీ శాఖ మాత్యులుగా ఉన్నప్పుడు శ్రీకాళహస్తి నియోజకవర్గం పూర్తిగా పచ్చదనంతో ఉండేటట్లు అనేక కార్యక్రమాలు చేశారన్నారు. లక్షలాది మొక్కలు నాటించారన్నారు. కొండలపై గింజలు హెలికాప్టర్‌తో చల్లించాడని... తద్వారా కొండలంతా పచ్చగా ఉన్నాయన్నారు. రోడ్ల పక్కన అంతా మొక్కలు నాటించాడని... కాలేజీ గ్రౌండ్ల నందు మొక్కలను నాటించాడని అవి తిరిగి పెద్దవై తద్వారా ఆ ప్రదేశాలంతా చల్లగా ఆహ్లాదకరంగా ఉన్నాయని తెలియజేశారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుమారుడు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా పర్యావరణం కాపాడటానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాడన్నారు. కొంతమంది పుట్టినరోజులు సందర్భంగా పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని... వారందరూ కూడా దయవుంచి ఆ రోజు ఒక మొక్కనైనా నాటాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల వద్ద, ముఖ్యమైన ప్రదేశాలలో మొక్కలను నాటాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లోకేష్, ఎంపీడీవో సురేష్ బాబు, అటవీశాఖ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన పెంచుకోండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు సూచించారు. తొట్టంబేడు మండలం కొణతనేరి పంచాయతీ గాంధీ సెంటరులో శుక్రవారం పౌరహక్కుల దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దారు మధుసూదనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో పౌరహక్కులపై ఎన్నో అంశాలు పొందుపరిచారన్నారు. ఈ హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకుంటే బాగుంటుందన్నారు. హక్కులపై అవగాహన ఉంటే ఏదైనా అన్యాయం జరిగినపుడు ప్రశ్నించవచ్చన్నారు. సామాన్య ప్రజలకు హక్కులపై అవగాహన పెంచడానికే పౌర హక్కుల దినం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీసుల శాఖలతో పాటు ప్రజాప్రతినిదులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పచ్చదనంతో నియోజకవర్గం కళకళలాడాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: పచ్చదనంతో నియోజ కవర్గం కళకళలాడాలని నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి డాక్టర్ పొన్న యుగంధర్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుప్పానిగుంట సమీపంలో నగరవనం వద్ద అటవీశాఖ అధికారి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో 29 శాతం మాత్రమే పచ్చదనం ఉందని, విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోని రాష్ట్రంలో 50 శాతం పచ్చదనాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొక్కల పెంపకం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాదని ప్రతి ఒక్కరూ తమకు అనుకూలమైన ప్రదేశాల్లో మొక్కలను నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. మొక్కల పెంపకంలో దేశీయ జాతులను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక వృక్ష జాతులను నాటడం ద్వారా జీవ వైవిధ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడుకోవచ్చని తెలిపారు. అనం తరం అటవీశాఖ అధికారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ మన దేశ భౌగోళిక పరిస్థితులకు విరుద్ధంగా ఉండే అన్యజాతుల మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని చెప్పారు. అనంతరం పలురకాలైన దేశవాళి మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి కరణ్బాంగ్, ఎఫ్ఎస్ రవిరావు బీట్ అధికారులు గంగులయ్య, దొర స్వామి. వినోదకుమార్, అరుణ, రెహన్, టీడీపీ మండల అధ్యక్షుడు చెంగల్రాయయాదవు, నియోజక వర్గం బీసీసెల్ అధ్యక్షుడు రవియాదవు, సందని, జనసేన నాయకులు పలువురు పాల్గొన్నారు.

మోసపోయిన పట్టు చీరల వ్యాపారి

లక్షలాది రూపాయలు ఎగ్గొట్టిన మహిళ

విశాలాంధ్ర-చంద్రగిరి: ధర్మవరం తొగట వీధికి చెందిన పండు సిల్క్ యజమాని ముత్తిరెడ్డి సాయికుమార్ చంద్రగిరి మండలం బుచ్చినాయుడు పల్లి గ్రామం మోహన రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న కందుకూరి గాయత్రి చేతిలో లక్షలాది రూపాయలు మోసపోయినట్లు సమాచారం. వివరాలిలా వున్నాయి. ముత్తిరెడ్డి సాయికుమార్ ధర్మవరం తొగట వీధిలో పండు సిల్క్ పట్టు చీరల వ్యాపారం నిర్వహిస్తున్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా చంద్రగిరికి చెందిన గాయత్రి, సాయికుమార్ వద్ద పట్టు చీరలు తీసుకొచ్చి వ్యాపారం చేస్తూ ఉండేది. ధర్మవరంలోని ఏజెంట్ నారాయణస్వామి ద్వారా పరిచయమైన సదరు మహిళ లక్షలాది రూపాయలు పట్టుచీరలు తీసుకుని అందుకుగాను తన గుమస్తా పి.మునస్వామికి చెందిన కరూర్ వైశ్యా బ్యాంక్ తిరుపతి బ్రాంచ్ చెక్కులను సెక్యూరిటీగా ఇచ్చింది. సకాలంలో గాయత్రి నగదు చెల్లించకపోవడం కనీసం సమాచారం కూడా లేకపోవటంతో సాయికుమార్ చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో పోలీసులు గాయత్రిని పిలిపించి విచారించగా సాయికుమార్ కు చెల్లించాల్సిన నగదును తొందరలో చెల్లిస్తానని ఒప్పుకున్నట్లు సాయి కుమార్ తెలిపారు. గాయత్రి సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో సాయికుమార్ శుక్రవారం గాయత్రి కోసం తన ఇంటి బయట వేచి చూసి ఆమె రాకపోగా కనీసం సమాధానం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. గతంలో ఇదే తరహాలో తమిళ నాడు రాష్ట్రం ఆరణికి చెందిన బట్టల దుకాణం లో కూడా ఇదే తరహాలో బట్టల యజమానిని కోట్ల రూపాయలు గాయత్రి మోసం చేసినట్లు సాయికుమార్ ఆరోపించారు.

లక్ష్యాలను ఎంచుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర-చిత్తూరు: పోటీ ప్రపంచంలో విద్యార్థినులు లక్ష్యాలను ఎంచుకొని, నైపుణ్యాన్ని పెంపొందించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. చిత్తూరులోని సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆ కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ప్రారంభించారు. అంతకు ముందు కళాశాలకు చేరుకున్న చిత్తూరు ఎంపీకి కళాశాల ఫౌండర్ ఎన్.పి.యస్ వెంకటేశ్వర చౌదరితో కలిసి ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ అధ్యాపకులు, విద్యార్థులుఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ కళాశాల అభివృద్ధిని ఎంపీ కి తెలియజేశారు. అలాగే బుందేల్ ఖండ్ తరహాలో శ్రీ సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వృద్ధి చేసేందుకు చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులకు సంబంధించి బీసీ హాస్టల్ ను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చిత్తూరు కేంద్రంగా సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, చిత్తూరు పార్లమెంటును విద్యా హబ్ గా తీర్చిదిద్దాలని, విద్యార్థుల ఉన్నతికి బాటలు వేయాలని విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా తన విన్నపాన్ని మన్నించి, యూనివర్సిటీ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. బిసి హాస్టల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపితే తప్పకుండా హాస్టల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆకర్షణకు లోనుకాకుండా.. క్రమశిక్షణతో విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిందని, దీన్ని అందిపుచ్చుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలిపారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అప్పుడే ఏ రంగంలోనైనా రాణించేందుకు వీలవుతుందని, నారీ శక్తిని చాటేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికార అనధికార ప్రముఖులు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటీ, ఎన్వోటీలివ్వాలి: ఎన్ఎంయూ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఆర్టీసీ ఉద్యోగులకు ఓటి, నైట్ అవుట్ అలవెన్సులు ఇవ్వాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్త ట్రెజరీ పాలసీ ప్రకారం ఆర్టీసీ ఉద్యోగుల అలవెన్సులు ఎత్తివేయడాన్ని నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఎదుట ఎన్ఎంయూ నాయకులు శుక్రవారం గేట్ ధర్నా నిర్వహించారు. నైట్ హాల్ట్ తో అదనపు పని గంటలు చేసే ఆర్టీసీ ఉద్యోగులకు గతంలో అలవెన్సులు ఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు గుణశేఖర్ అన్నారు. అయితే ట్రెజరీ అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా ఆ రెండింటిని కలిపేసి ఉద్యోగుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా లీవ్ ఎన్ క్యాష్మెంట్, ఎఎఎస్ ఇంక్రిమెంట్లు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ వైడీ కుమార్, డిపో కార్యదర్శి జీ.శివ కుమార్, డిపో సంయుక్త కార్యదర్శులు సీకే.రెడ్డి, పీఏస్. ఖాన్ గ్యారేజ్ కార్యదర్శి పీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: తెలుగు భాష దినోత్సవాన్ని వెదురుకుప్పం డా. వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులచే కవితలు, కథలు, వ్యాసాల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న లత చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. వ్యవహార భాషకు గిడుగు వెంకట రామమూర్తి సేవలను కొనియాడారు. గ్రాంథిక భాష ఉద్దండులను ఎదుర్కొని గ్రామ్యాచార్యులు అంటూ హేళన చేస్తున్నా, అన్నింటినీ ఎదుర్కొని నిలిచి పోరాడాడు. శ్రీకాకుళం ప్రాంతంలో పుట్టి వ్యావహారిక భాష కోసం పాటుపడినాడు. వ్యావహారిక భాషను అభిమానిస్తున్నా గ్రాంథిక భాషను ద్వేషించలేదన్నారు. సమాజంలోని అనేక అంశాలు సంస్కృతి సంప్రదాయాలు ముందు తరాలవారికి తెలియలన్నా, దిగువ ఉండే వారు బాగుపడాలన్నా, స్త్రీ ఉద్ధరణ జరగాలన్నా అది ఒక వ్యావహారిక భాష తోనే సాధ్యం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించేలా చూడాలన్నారు. డా ప్రభాకర రావు. జీవిత చరిత్రలు, కథలు, పాటలు, వ్యాసాలు, చరిత్రలోని అనేక అంశాలు ఎక్కువగా గ్రంథస్థం కావడానికి వ్యావహారిక భాష ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. వెంకటేష్, సముద్రమంత మధురమైన తెలుగు సాహిత్యంలో స్వాతంత్ర కవితోద్యమం, భావకవిత్వం, దిగంబర కవిత్వం, విప్లవ కవిత్వం, స్త్రీ వాద కవిత్వం దళిత వాద కవిత్వం ఇలా అనేక రకాల ప్రక్రియలు, రూపాలు వ్యాకరణ అంశాలు తెలుగుజాతి మనుగడను కాపాడుతున్నాయని ఆయా విషయాలను ఉదహరిస్తూ ఉపన్యసించారు. తెలుగు సహాధ్యక్షులు డా.భీమ మోహన రావు. తెలుగు భాష పరిరక్షణలో విద్యార్థుల కర్తవ్యాన్ని గుర్తు చేసుకున్నారు. జాతి మనుగడ మాతృ భాష తోనే సాధ్యం అని విద్యార్థులు మాట్లాడటం భాష పట్ల వారి గల బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ మాడ వీధులను తనిఖీ చేసిన ఈవో

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయ నాలుగు మాడవీధులను టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ శ్రీధర్ మరియు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో విశేషమైన గరుడసేవకు ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా, జిల్లా పోలీసులతో పాటు టీటీడీ ఉన్నతాధికారులు వాహన మండపం నుండి తనిఖీలు ప్రారంభించి, వివిధ గ్యాలరీల్లోని ప్రవేశ నిష్క్రమణ మార్గాలను, గరుడ సేవలో గ్యాలరీలను రెండవసారి నింపడం, ఇతర భద్రతా అంశాలను పరిశీలించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున చక్రస్నానం, ఇతర సంబంధిత అంశాలపై స్వామి పుష్కరిణి లోపలికి మరియు వెలుపలికి వచ్చే మార్గాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఈవో మాట్లాడుతూ, అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. టిటిడి నిఘ మరియు భద్రత విభాగము, పోలీసుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమలకు వచ్చే భక్తులను ఉచితంగా చేరవేసే ధర్మ రథాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవో హెల్త్ ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్మధుసూధన్ ప్రసాద్, విజిఓలు సురేంద్ర, రామ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యూపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు: యూటీఎఫ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ వద్దే వద్దంటూ యూటీఎఫ్ నాయకులు శుక్రవారం శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. యూపీఎస్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒరిగేదేమీ లేదని... ఓపీఎస్ అమలయ్యే వరకు యూటీఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆ సంఘం జిల్లా సహాధ్యక్షులు సూర్య ప్రకాష్ స్పష్టం చేశారు. యూపీఎస్ విధానం బాగుందంటూ ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తూ, ప్రజలకు తప్పుడు సంకేతాలిస్తూ ఊకదంపుడు ప్రచారాలు చేస్తున్నారే తప్ప ఆ విధానంలో పాత పెన్షన్ విధానంలో ఉన్న సౌలభ్యాలు లేవని తేల్చి చెప్పారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూపీఎస్ విధానానికి స్వస్తి పలకకుంటే తగిన పర్యావసనాలు చవిచూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కే.మోహన్‌బాబు, ఓ.విజయ కుమార్, నాయకులు, వై. విజయశ్రీ, జి.శ్రీనివాసుల, శివకుమార్, దీపిక, మునెయ్య, హేమాంబరధరరావు, భక్తవత్సలం, ఈశ్వరయ్య, అబ్దుల్ సమాద్, బి.రవి కుమార్, గుణశేఖర్, పురుషోత్తం, రుక్మాంగదరెడ్డి పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాయీ బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నాయి బ్రాహ్మణుల కనీస వేతనం రూ. 25 వేలు పెంచినందుకు ప్రభుత్వానికి టీడీపీ తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పార్టీ యువ నాయకుడు దేవరాజులు పాండీదూర్ కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలు కనీస వేతనంగా ప్రకటించడం... పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు. క్షవరశాలలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, స్థానిక ఎన్నికలలో నాయీ బ్రాహ్మణులకు పోటీపడే శక్తి లేనందున వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం ఇవ్వాలని... బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

వనమహోత్సవంలో జిల్లా విద్యాశాఖాధికారి



విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 30న మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో వన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. చెట్లు వలన ఉపయోగాలు అనే అంశంపై ఎస్సే రైటింగ్ క్విజ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు హాజరై గవర్న మెంట్ పాఠశాలను మరియు జడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ పాఠశాలలను సందర్శించి పాఠశాల ఆవరణంలో విద్యార్థులతోపాటు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ మానవునికి ఆహారం దుస్తులు నివాసంతోపాటు ప్రాణ వాయువు అవసరమన్నారు. తర్వాత గవర్నమెంట్ పాఠశాలలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని భుజించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓతో పాటు మండల విద్యాశాఖ అధికారి పి.లీలా రాణి, గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం శంషీర్ జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఆఫీస్ స్టాఫ్ గిరిధర్, సిఆర్ఎంటి గీతా ఉన్నారు.

వాతావరణ కాలుష్య నివారణకు చెట్లు పెంచడమే మార్గం

విశాలాంధ్ర-గంగవరం: పలమనేరు లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి వాలంటీర్లు వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టి రోడ్డుకు ఇరువైపులా సుమారు 200 మొక్కలను నాటడం జరిగింది. ఆ కళాశాల కరస్పాండెంట్ ఎం.రవీంద్రబాబు మాట్లాడుతూ... వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలను నాటడం వాటిని పెంచటమే మార్గం అని హరిత విప్లవానికి నాంది పలికాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఇంచార్జి కిషోర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కటింగ్ షాప్‌ను ప్రారంభించిన పోతు గుంట విజయ్ బాబు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఉదయం ఎల్ఐసి ఆపోజిట్ ఎదురుగా నూతనంగా కటింగ్ షాపు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోతు గుంట విజయబాబు చేతుల మీదుగా ఎల్ బిసి కటింగ్ షాప్ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పుత్తూరు పట్టణ ప్రాంతంలో ఎక్కువ జనాభా సంఖ్య పెరగడం వల్ల అలాగే కాలేజీ ప్రైవేట్ ఆస్పత్రిలో చిన్న చిన్న ఫ్యాక్టరీలో ఇలా పుత్తూరులో ఎక్కువ సంఖ్య జనాభా ఉండడంవల్ల పుత్తూరు అభివృద్ధిలోకి ముందు అందులో ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డిఎస్‌పి ప్రభాకర్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి ని స్థానిక కార్యాలయంలో మర్యాద పూర్వకంగాపలమనేరు డిఎస్పి ప్రభాకర్ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఇరువురు నియోజకవర్గంలోని వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే డీఎస్పీకి పలు సూచనలు అందించారు.

ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం

విశాలాంధ్ర-గంగవరం: ఎంవిఆర్ డిగ్రీ కళాశాల యందు, వనమహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి ఐఎఫ్ఎస్, పలమనేరు రేంజ్ ఫారెస్ట్ అధికారులు మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ అధికారులు వేణుగోపాల్, సబ్ డిఎఫ్ఓ, శివన్న ఎఫ్ఆర్ఓ, పలమనేరు కళాశాల కరస్పాండెంట్ ఎంవిఆర్, ప్రిన్సిపల్ లక్ష్మీ సుధా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అమర్నాథ్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. విద్యార్థిని విద్యార్థులు చేత వనమహోత్సవ ప్రతిజ్ఞ చేయించి, కళాశాల ప్రాంగణంలో ప్రతి విద్యార్థికి మొక్కలు పంపిణీ చేశారు. వీటి సంరక్షణ బాధ్యతను తెలియజేసి, మానవ జీవితంలో ఆక్సిజన్ ఎంత ముఖ్యమో... చెట్లు పెంచడం వలన ఆక్సిజన్ తగినంత లభిస్తుందని, కాలుష్యాన్ని తగ్గించే వీలుందని ఈ సందర్భంగా పిల్లలకు అవగాహన కలిగించారు.

పలమనేరు బాలాజీకి తెలుగు భాషా పురస్కారం

విశాలాంధ్ర-పలమనేరు: గిడుగు రామమూర్తి పంతులు 161వ జయంతిని పురస్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన రచయిత, ఎంపిడిఒ పలమనేరు బాలాజీకి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర తెలుగు భాషా పురస్కారాన్ని అందుకున్నారు. రచయితగా, కవిగా కాలమిస్ట్‌గా, చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్తగా, పలమనేరు రచయితల సంఘం అధ్యక్షుడుగా, రాయలసీమ సాహిత్య సభ నిర్వాహకులలో ఒకరుగా పలమనేరు బాలాజీ తెలుగు భాషా సాహిత్యరంగాలలో మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు భాషా పురస్కారం అందుకున్న సందర్భంగా వీరికి వివిధ సాహిత్య సంఘాల రచయితలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

అట్టహాసంగా గల్లా అరుణ స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుపతి సమీపంలోని అమర్ రాజా ఆడిటోరియంలో శుక్రవారం మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే గల్లా అరుణ కుమారి స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు అరుణ కుమారి గొప్పదనం, పుస్తకంలోని అంశాలను ప్రస్తావించారు. ద్రవిడ వర్సిటీ మాజీ వీసీ కొలుకులూరి మధు జ్యోతి మాట్లాడుతూ.. ఇంత ప్రజల అభిమానం సంపాదించడం గొప్పవిషయం అన్నారు. కొత్తగా పుస్తకం రాస్తున్న అరుణకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ రచయిత్రి లలిత కుమారి మాట్లాడుతూ.. ఈ పుస్తకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, రాజకీయ డాక్యుమెంట్ అని చెప్పారు. మహిళలు తమ స్వీయ చరిత్రలు రాయడం చాలా అరుదు అని చెప్పారు. రాజకీయ గమనంతో అధికారం ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టేలా అరుణకుమారి స్వీయ చరిత్రలో ఆవిష్కరించారని చెప్పారు. అమర్ రాజా హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. తన తల్లి తమ కోసం చిన్నప్పుడు ప్రత్యేకంగా కథలు రాశారని గుర్తు చేసుకున్నారు. ఈనాడు ఎడిటర్ మానుకొండ నాగేశ్వరరావు, ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. పుస్తక రచనలో గల్లా అరుణ్ కుమారి అసాధారణ ప్రతిభ చూపారని కొనియాడారు. తన రచనల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. గల్లా అరుణకుమారి భర్త రామచంద్రనాయుడు మాట్లాడుతూ అరుణకుమారి స్వీయ చరిత్రకు 61 ఏళ్ల ప్రత్యక్ష సాక్షిని అని అన్నారు. కుమారుడు, మాజీ ఎంపీ గల్లా జయదేవ్ మాట్లాడుతూ 37 ఏళ్ల వయసులోనే ప్రపంచాన్ని అమ్మ చదివారన్నారు. చివరగా అరుణ కుమారి మాట్లాడుతూ.. తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లే పుస్తకం రాయడం సాధ్యమైందని అన్నారు. తన జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరి గురించి రాసుకున్నానని.. ఇది తనకోసం రాసుకోలేదని పది మంది గురించి రాసుకున్నాన్ని చెప్పారు. అప్పటి పరిస్థితులను గుర్తు చేసుకుంటూ స్వీయ చరిత్ర రాసుకున్నానని, ఎవరిని కించపరచాలని రాసుకోలేదని చెప్పారు. తన గురించి రాయాలని కుమార్తె ఒత్తిడి చేసిందని, స్వీయ చరిత్ర రాయగలనా అని భావించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెస్కో ఎడిటర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

అంధకారంలో ముక్కంటి ఆలయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షం కారణంగా శుక్రవారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఆలయం ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరా ఆగిపోయింది. విద్యుత్ సరఫరా లేని సమయంలో జనరేటర్లను ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే సిబ్బంది జనరేటర్లను ఆన్ చేయలేదు. దీంతో సాయంత్రం 6.40 గంటల నుంచి 7 గంటల వరకు సుమారు 20 నిమిషాల పాటు ఆలయంలో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఏడు గంటలకు తిరిగి రావడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఏడాదికి 150 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఆలయంలో సుమారు 20 నిమిషాల పాటు విద్యుత్ సరఫరా ఆగిపోయినా ఎవరూ పట్టించుకోలేదు. ఎలక్ట్రిషన్లకు ఇతర పనులు అప్పగించడం వల్ల ఈ పరిస్థితి వచ్చినట్లు సిబ్బంది చెబుతున్నారు. ఆలయం వద్ద శుక్రవారం ఉదయం నుంచి పలుసార్లు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అయినా సిబ్బంది జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. అధికారులయినా సకాలంలో స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇటువంటి పరిస్థితి తిరిగి రాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పర్యావరణ పరిరక్షణకు రాజనేని ట్రస్టు కృషి

విశాలాంధ్ర-చిల్లకూరు: పర్యావరణ పరిరక్షణ కోసం రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు సూచనలతో, ట్రస్టు సభ్యులు శుక్రవారం మండలపరిధిలోని పున్నపువారిపాళెం పాఠశాల లో 50 మొక్కలను నాటడం జరిగింది. విద్యార్థుల యూనిఫారములు కుట్టించుకోవడానికి 10 వేల రూపాయల నగదును ప్రధానోపాధ్యాయులు స్వతంత్ర కుమారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్రమణ్యం, రాజు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అంతా కిషోర్ రెడ్డి చేశారు..!

విశాలాంధ్ర-ఏర్పేడు: భూ ఆక్రమణలకు కేంద్రంగా మారిన శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలం గత ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. రాజకీయ బలం అధికారుల అండదండలతో ఏకంగా ఒకరి పేరు మీద ఉన్న భూములను మరొక్కరి మీద మార్చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న బాధిత రైతు గత మూడేళ్ల నుండి అధికారులు చుట్టూ తిరిగినా ఏ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సోదరుడు కిషోర్ రెడ్డి చెబితేనే చేస్తామని అధికారులు మాట చెప్పి తిరిగి పంపిస్తా వచ్చారు. చివరికి మనసు చంపుకుని కిషోర్ రెడ్డి దగ్గరికి వెళితే నేను చెప్పిన దగ్గర సంతకాలు పెట్టి వెళ్లిపో లేదంటే నీ మీద ఉన్న భూమి మొత్తం మార్చేస్తాను అని బెదిరించాడు. ఈ ఉదాంతం ఏర్పేడు మండలంలోని కందాడు పంచాయితీ సదాశివపురం గ్రామంలో వెలుగు చూసింది. దీనిపై బాధిత రైతు సురేంద్ర రాజు ఏర్పేడు మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించి తన ఆవేదనను వెల్లడించారు. సురేంద్ర రాజు మాట్లాడుతూ ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ సదాశివపురం గ్రామానికి చెందిన సుబ్బరాజుకు ఇద్దరు భార్యలు. సుబ్బరాజు పేరు మీద 17 ఎకరాలు పొలము ఉంది. ఈ పొలములో ప్రస్తుతం మామిడి తోట కలదు. ఈ భూమిని సుబ్బరాజు తన మొదటి భార్య నరసమ్మ కుమారుడు సురేందర్ రాజు పేరు మీదట ఆరు ఎకరాలను పట్టా చేయించాడు. అదేవిధంగా రెండో భార్య మీద ఆరు ఎకరాలను పట్టా చేయించి పెట్టాడు. మిగిలిన భూమిని తన పేరుతో ఉంచుకున్నాడు. అయితే సుబ్బరాజు చనిపోవడంతో ఆయన రెండో భార్య అమ్ములు కుమారుడు చంద్రశేఖర్ రాజు వైసీపీ నేత కావడంతో అప్పటి వైసిపి ఎమ్మెల్యే మధు శోధన రెడ్డి సోదరుడు కిషోర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడంతో రికార్డులను తారుమారు చేశాడని ఆరోపిస్తున్నారు. కిషోర్ రెడ్డికి చంద్రశేఖర్ రాజు పర్సనల్ డ్రైవర్ కూడా.. ఈ సన్నిహితంతో సుబ్బరాజు మొదటి భార్య కుమారుడు సురేంద్ర రాజు పేరిట ఉన్న భూములను ఆన్లైన్లో రాజకీయ బలంతో అధికారుల అండదండలతో చంద్రశేఖర్ రాజు ఆయన సోదరుడు విజయ్ కుమార్ రాజు చంద్రశేఖర్ రాజు, ఆయన భార్య ధనమ్మ (ఎండి పుత్తూరులో సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న) పేరిట మార్చేసుకున్నాడు. అంతేకాకుండా అధికారుల అండదండలతో కేవలం సుబ్బరాజుకు చంద్రశేఖర్ రాజు విజయ్ కుమార్ రాజు అనే ఇద్దరు పిల్లల మాత్రమే ఉన్నారని ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్‌ను పొందారు. ఈ సర్టిఫికెట్టు ఆధారంగా చేసుకుని అధికారులు అండదండలతో సురేంద్ర రాజు, ఆయన తండ్రి సుబ్బరాజు పేరిట ఉన్న భూములను ఆన్లైన్లో ఏమార్చి మార్చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సురేందర్ రాజు 2022 నుండి ఏర్పేడు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ, రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నాడు. గత మూడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న ఎవరో పట్టించుకోలేదని బాధిత రైతు సురేంద్ర రాజు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ సమాచారాన్ని ప్రస్తుతం ఉన్న తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు కూడా వినతి పత్రం నివేదిక రూపంలో అందజేశానని చెప్పారు. అలాగే శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి కూడా ఈ సమస్యను విన్నవించుకున్నారని తెలిపారు. ఆన్లైన్లో ఏమార్చిన అధికారులపై రాజకీయ బలంతో అధికారులను బెదిరించిన చంద్రశేఖర్ రాజు ఆయన భార్య సచివాలయం ఎంప్లాయ్ ధనమ్మ లపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ తమ కుటుంబాన్ని కాపాడాలని సదాశివపురం గ్రామానికి చెందిన సురేంద్రరాజు జిల్లా అధికారులను కోరుతున్నారు.

పద్మావతి డిగ్రీ కాలేజ్‌లో సోషల్ వర్క్ సబ్జెక్ట్‌కి

లెక్చరర్‌ని ఏర్పాటు చేయండి

విద్యార్థులతో అసభ్యంగా మాట్లాడుతున్న డాక్టర్ కోకిలపై చర్యలు తీసుకోండి

- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక తిరుపతి లోని పద్మావతి డిగ్రీ కాలేజ్‌లో బిఏ సోషల్ వర్క్ విద్యార్థుల సమస్యలను పరిస్కారం చేయాలనీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బండి చలపతి, బీసీ విద్యార్థి నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా బీఏ సోషల్ వర్క్ విద్యార్థులకి ఒక సబ్జెక్ట్ ని చెప్పడానికి డాక్టర్ కోకిలకి బాధ్యత ఇచ్చారు, కానీ ఆమె క్లాస్ లకి వెళ్లకుండా, పాఠాలు చేపలే దని విద్యార్థులు కళాశాల ఉన్నత స్థాయి అధికారులకి అనేక సార్లు వినపించిన పరిస్కారం చేస్తామంటున్నారు కానీ ఇంత వరకు ఆమె పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మరియు ఆమె స్థానంలో మరొకరిని నియమించకుండా విద్యార్థులకి అన్యాయం జరుగుతాంది అన్నారు. లెక్చరర్ కోకిల గారిని విద్యార్థులు వెల్లి మేడం మీరు క్లాస్ కి వచ్చి సిలబస్ పూర్తి చేయండి అని అడిగితే వస్తా వెళ్ళండి, అయినా మీకు సదువు ఏందుకు, మీకు చేపిన గోడకు చేపిన ఒకటే అని విద్యార్థులని అసభ్యకరంగా మాట్లాడుతూ దాదాపుగా మూడు నెలలు అవుతున్న కనీసం పది శాతం కూడా సోషల్ వర్క్ సబ్జెక్టు సిలబస్ పూర్తి చేయలేదంటే ఆమె ఏవిధంగా పని చేస్తుందో తెలుస్తాంది అన్నారు. విద్యార్థులు అనేక సార్లు డిపార్ట్మెంట్ హెడ్ దృష్టికి తీసుకెల్లిన , డాక్టర్ కోకిలకి మద్దతుగా నిలిచి విద్యార్థుల జీవితంకి నాశనం చేస్తున్నార న్నారు. సెప్టెంబర్ 3వ తారీకు లోపు సమస్యను పరిస్కారం చేసి విద్యార్థుల భవిషతన్ ని దృష్టిలో ఉంచుకొని అదనంగా మరోక లెక్చరర్ ని సోషల్ వర్క్ సబ్జెక్టు ఏర్పాటు చేయాలనీ కోరారు. లేనిపక్షం లో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల గేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు నవీన్, ప్రవీణ్, వినయ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారికి చెన్నైకి చెందిన టివిఎస్ మోటార్స్ ఎండి వేణు సుదర్శన్ శుక్రవారం టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనాలకు జరిగిన పూజలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం దాత వారికి వాహనాల తాళాలను అందజే శారు. 16 ద్విచక్ర వాహనాలలో 15 ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల ధర దాదాపు రూ.22 లక్షలు అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అప్పుస్మా తిరుపతి జిల్లా

నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునైటెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక నలంద స్కూల్ నందు జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా రాయలసీమ రీజియన్ ప్రెసిడెంట్ డా.ఎన్. విశ్వనాథరెడ్డి హాజరైనారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఎస్. భాస్కర రాజు, ఉపాధ్యక్షులుగా ఆర్.శ్రీధర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులుగా ఓం ప్రకాష్ రెడ్డి, సెక్రటరీగా ఎస్.మ్. భాషా, జాయింట్ సెక్రటరీగా రామకృష్ణా రెడ్డి, ట్రెజరీగా ఎన్. సుబ్ర మణ్యం రెడ్డి, ఈసీ మెంబర్లుగా మదన మోహన రెడ్డి ,వెంకటరమణ, డాక్టర్. హర్షిణి, తుల సీరాంలు ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. ఈకార్యక్రమంలో అపుస్మానాయకులు రవీంద్ర రెడ్డి, హరి నాథ్ శర్మ, శేష రెడ్డి, ఓబుల వెంకటరమణరెడ్డితోపాటు వలు పాఠశాలల అధినేతలు పాల్గొన్నారు.

యూపీఎస్సీ పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీలు

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న యూపీఎస్సీ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను అబ్జర్వర్ బ్రజిలాల్ మీనా, అడిషనల్ కమిషనర్, కమిషనర్ ఆఫ్ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్సెస్‌తో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1వ తేదీన నేషనల్ డిఫెన్స్ అకాడమి , నావెల్ అకాడమీ (II) 2024 పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు గణితం పేపర్ , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సెషన్ జనరల్ ఎబిలిటీ పేపర్ ఉంటుందని తెలిపారు. అలాగే కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ (II) 2024 పరీక్షలకు సంబంధించి ఉదయం 9 నుంచి 11 వరకు ఇంగ్లీష్ పేపర్, జనరల్ నాలెడ్జ్ పేపర్ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు ఉంటుందని, ఎలిమెంటరీ గణితం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, ఈ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్నారని, 821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు గదులు, త్రాగు నీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ సతీష్, లోకల్ ఇన్‌స్పెక్టింగ్ అధికారులు తహసీల్దార్ భాగ్యలక్ష్మి, వెన్యూ ఇంచార్జీలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలు : 1) 50005 శ్రీ పద్మావతి గర్ల్స్ హై స్కూల్, వెస్ట్ చర్చ్ రోడ్డు, బాలాజీ కాలనీ తిరుపతి. (కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్ష (II) 2024 కేంద్రం), 2) 50001 శ్రీ పద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్ - ఎ), తిరుపతి (నేషనల్ డిఫెన్స్ అకాడమి ,నావెల్ అకాడమి పరీక్ష (II) 2024 కేంద్రం), 2) 50002 శ్రీ పద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్ -బి), తిరుపతి (నేషనల్ డిఫెన్స్ అకాడమి , నావెల్ అకాడమి పరీక్ష (II) 2024 కేంద్రం).

శెట్టిపల్లి చేపల చెరువు ద్వారా కార్పొరేషన్‌కు

రూ.25.50 లక్షల ఆదాయం: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి చేపల చెరువు, చక్రాల గుంటకు శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా 25.50 లక్షల రూపాయలు నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చినట్లు కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థలో ఇటీవల విలీనమైన శెట్టిపల్లిలోని చేపల చెరువు, చక్రాలబండ గుంటకు శుక్రవారం వేలంపాట నిర్వ హించామని అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో శుక్రవారం ఉదయం జరిగిన బహిరంగ వేలంలో మునిశేఖర్, మహేష్, హరీష్‌లు ఒక్కొక్కరు పది లక్షల రూపాయలు డిపాజిట్ మొత్తం చెల్లించి బహిరం గ వేలంలో పాల్గొన్నారు. ఈ పాటలో హరీష్ 25.40 లక్షల వరకు పాడగా, ఏం మహేష్ యాదవ్ 25.50 లక్షల రూపాయలతో హెచ్చు పాటదారునిగా నిలిచి పాట దక్కించుకున్నారని తెలిపారు. దీంతో నగరపాలక సంస్థకు 25.50 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని కమిషనర్ తెలిపారు. హెచ్చు పాట పాడిన వారు 15 రోజుల లోపల సగం వేలం మొత్తాన్ని చెల్లించి, మిగిలిన మొత్తాన్ని మరో 15 రోజుల లోపల చెల్లించాలని తెలియజేశారు. కార్పొరేషన్ నిబంధనలు మేరకు మాత్రమే లీజు దారుడు నడుచుకోవాలని నిబంధనలు అతిక్రమించినచో లీజు రద్దు చేయబడునని మరియు వారు కట్టిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదని తెలిపారు. శెట్టిపల్లి పంచాయతీ కార్పొరేషన్ లో విలీనం అయిన తర్వాత మొట్టమొదటి పర్యాయం ఈ వేలంపాట నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వేలంపాటలో ఉప కమిషనర్ అమరయ్య, రెవిన్యూ ఆఫీసర్ కె ఎల్ వర్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు జ్యోతిష్ రెడ్డి, నవీన్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకామణి భవనాన్ని తనిఖీ చేసిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని పరకామణి భవనాన్ని టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా హుండీల తరలింపు, నాణేలు, కరెన్సీల విభజన ప్రక్రియ, పరకామణి లెక్కింపు, లెక్కిం పు ప్రక్రియ, డ్రెస్ కోడ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తరువాత ఈవో సీసీటీవీ గదిని కూడా పరిశీలించారు. అంతకుముందు కట్టుదిట్టమైన భద్రత నడుమ తిరుమల ఆలయం నుంచి పరకామణి భవనానికి హుండీల తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం తిరుపతి పరకామణి, పరకామణి సేవకులు, ఉద్యోగులతో పాటు బ్యాంకు అధికారులతో చర్చించారు. హుండీల్లో బంగారం, ఇతర విలువైన వస్తువులు, విరాళాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, ఇతర సంబంధిత సమాచారాన్ని ఈవోకు వివరించారు. ఈవో వెంట ఏస్ ఈ-2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవో ఇంచార్జ్ పరకామణి విజయలక్ష్మి, పరకామణి, ఇంజనీరింగ్, విజిలెన్స్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో చెట్ల నరికివేతను నిరసిస్తూ

రిజిస్టర్ కార్యాలయం ఎదుట ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు చెట్లు నరికి వేతను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్ మాట్లాడుతూ విశ్వవిద్యాల యం లో చెట్లు నరికి వేస్తున్న యూనివర్సిటీ అధికారులు చూస్తూ ఊరుకుండడం నిజంగా బాధాకరమని, యూనివర్సిటీ అందానికి కారణం చెట్లు అలాంటి చెట్లను నరికి వేయడమంటే పర్యావరణాన్ని దెబ్బతీయడమే అని వాళ్ళు వాపోయారు, ఓ పక్క సేవ్ ట్రీస్, సేవ్ యూనివర్సిటీ, అని యూనివర్సిటీలో బోర్డులు పెట్టి మరోపక్క కిల్ ట్రీస్, అనేటువంటి నినాదాన్ని ఏ విధంగా తీసుకుపోతారు అని వాళ్ళు మాట్లాడారు. ఈ కార్యక్రమం అనంతరం రిజిస్టర్ భూపతి నాయుడు మాట్లాడుతూ యూనివర్సిటీలో అక్రమంగా, అన్యాయంగా ఏ పని చేసిన యూనివర్సిటీ సహించలేదు, అలాంటిది చెట్లను అన్యాయంగా నరికి వేస్తే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన విద్యార్థుల సమక్షంలో హామీఇచ్చారు. మరోపక్క యూనివర్సిటీ పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలుగా ఎంతటి పోరాటా లకైనా సంసిద్ధంగా ఉంటామని వారు రిజిస్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, చంద్ర రంజిత్, యువ, వినోద్, నరేంద్ర, వీరేష్‌లు, విద్యార్థి విద్యార్థినీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.